# వొణుకుబాడు

కైఫియ్యతు మ॥ వొణుకుబాడు సంతునాదెండ్ల తాలూకే చింతపల్లి సర్కారు ముతుర్జాంన్నగరు ౧౨౨౭ ఫసలీ (1817 AD) మజుకూరి కరణాలు దేవళ రాజు అప్పన్నయ్య యీ గోపరాజు వ్రాయించ్చినది.

పూర్వం నుంచ్చి యీ గ్రామానకు వొణుకుబాడు అనేవాడికె వున్నది. తదనంతరం కొన్ని సంవ్వత్సరములకు కుళోత్తుంగ చోళ మహారాజు యీ దేశం ప్రభుత్వం చేస్తూంన్నూ యీ గ్రామ మధ్యమంద్దు ఆలయం కట్టించ్చి రామేశ్వ్వరుడనే లింగమూత్తిర్నని ప్రతిష్ఠ చేశి శాలివాహనం ౧౦౩౯ (1117 AD) శకం లగాయతు కొన్ని సంవ్వత్సరములు రాజ్యం యేలిన మీదట గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి దేవమహారాజు ప్రభుత్వం చేశే యడల వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న మిరాశీలు నిన్నర్ణయించ్చే యడల కౌండ్డిన్యస గోతృలుంన్ను ఆపస్తంబసూత్రుల్ను సంప్రటం వారికి యేకభాగంగ్గా మిరాశీ నిన్నర్ణయించ్చినారు గన్కు తత్సంతతివారు పరంపరా అనుభవిస్తూ వుంన్నారు.

వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వం జరిగిన మీదట మొగలాయి పభుత్వములో బారాముత సద్ధీ వగైరా కాయిదాలు నిన్నర్ణయించ్చే యడల మజ్కూరి కరణాలు అయ్ని సంప్రటం వారికి కొండ్డవీటి శీమ స్తళం కరిణీకపు హోదా యిచ్చినారు గన్కు వారు యీ రెండ్డు హోదాల వల్లగజాంత్ర ఐశ్వర్య సంప్పన్నులయి వుండ్డగా నుదురుబాటి యర్రయ్య అనేవాడు అగ్ని స్తంభన జలస్తంభన గరడేసాము మొదలైయ్ని విద్యను గ్రహించ్చి యీ సంప్రటి వారివద్దకు వచ్చి వీరి వద్ద నౌకరీ వుండ్డి త్నవిద్యలు యావత్తూ చూపుతూ వుండి వకానొక కాలమంద్దు అప్రమాణంచ్రాతను కుటిల విద్యచ్రాతను కారుమద్దుతూ వార్ని మొప్పించి వారి స్త్రళకరిణీకం హరించ్చినాడు గన్కు సదరహీ సంప్రటివారు గ్రామ కరిణీకపు హోదాలలో నేవుండ్డి వున్నారు. అప్పట్లో యర్రయ్య అనేవాడు యీ గ్రామ మధ్యమంద్ధు విస్తారమయ్ని చెర్వు తవ్వించ్చి జలస్తంభన బావి అనే పేరు పెట్టి యీ బావిలో ప్రతి నిత్యముంన్ను జలస్తంభన సాదనం చేస్తూ వుండేదట యిప్పుడు ఆ స్థళానకు జలస్తంభన బావి తరాలు వాడు కొంట్టుంన్నారు. స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి రాజు జమీదార్లకు పంచ్చిపెట్టేయడల కొండ్డవీటి శీమ నాయకులయ్ని కటికవీటి వారు తాళ్లూరు వగైరా యేడు గ్రామాదులు ముఠాచేశి వాశిరెడ్డి పద్మనాభునింగ్గారి తాలూకాలో పోయి కాశీ చేశివారికి జాహగీరు కింద యిచ్చినారు గన్కు అప్పట్లో యీ గ్రామం తాళ్ళూరి పల్లెలో దాఖలు అయి కటికెనేని వారికి కొంన్ని దినాలు జాహగీరు కింద్ధ చెల్లుతూ వచ్చినది.